## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన హౌసింగ్ డిఇ కవితాస్రవంతి

**జగదేవ్‌పూర్, నవంబరు 25 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండల పరిధిలోని నిర్మల్‌నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మంగళవారం హౌసింగ్ డివిజనల్ ఇంజనీర్ కవితాస్రవంతి జగదేవ్‌పూర్ ఎంపిడివో రాంరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, లబ్ధిదారులు నిర్మాణాలను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అన్నారు. బిల్లుల చెల్లింపులో ఏమైనా సాంకేతిక లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.
అంతకు ముందు పూర్తయిన ఇళ్లలోకి వెళ్లి పరిశీలించి నిర్మాణం బాగుందని, లబ్ధిదారుల కుటుంబంతో కలిసి ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాజా మొహినొద్దీన్, హౌసింగ్ ఏఈ విశాఖ, అలిరాజపేట మాజీ సర్పంచ్ మొగిలి లక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి, నిర్మల్‌నగర్ మాజీ ఉపసర్పంచ్ పద్మారావు, పంచాయతీ కార్యదర్శి మమత, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిర్మల : జగ్గారెడ్డి

**కొండాపూర్, నవంబరు 25 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని మల్కాపూర్ శివారులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్,జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్యేగా తాను పోటీ చేయనని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిర్మల ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వచ్చి మాట్లాడినా తన నిర్ణయం మారదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల జగ్గారెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.వచ్చే ఎన్నికల్లో మండలాల వారీగా ఒక్కొక్క నాయకుని తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్ గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.తాను అందుబాటులో లేకున్నా గాని పనులు మాత్రం చేస్తానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, రామ్ రెడ్డి, ప్రభుదాస్, నర్సింలు, సునీల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, పరికరాలను అందజేస్తున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

## మహిళా రైతులకు వ్యవసాయ పరికరాల అందజేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
వ్యవసాయం రంగంలో యాంత్రీకరణ వినియోగం ఏడాదికో కొత్త దశను చేరుకుంటుందని..గ్రామీణ ప్రాంతాల్లో మహిళా రైతులు యాంత్రీకరణను మరింతగా వినియోగించుకొని ఉత్పాదకతను పెంచుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-26లో భాగంగా జిల్లాలో ఎంపికైన 171 మంది మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు,పరికరాలను అందజేసి మాట్లాడారు. జిల్లాకు ప్రభుత్వం రూ. 1 కోటీ 7 లక్షల 80 వేల నిధులను మంజూరు చేసిందని నిధులతో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక, మానకొండూరు, జనగాం నియోజకవర్గాల మహిళా రైతులకు యంత్ర పరికరాలు సబ్సిడీపై అందించడం జరుగుతుందన్నారు. రబీ సీజన్‌కు అవసరమైన పరికరాలను సబ్సిడీపై అందించడం ద్వారా రైతులకు మద్దతునందిస్తున్నామని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు రైతులకు బ్రష్‌కట్టర్ తదితర యంత్రాలను త్వరలో అందజేయడానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ స్వరూపరాణి, సహాయ సంచాలకులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్‌లో గజ్వేల్ కరాటే విద్యార్థులకు చోటు

**గజ్వేల్ టౌన్, నవంబరు 25(ప్రభాతవార్త):** హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో విజన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కిక్ ఛాలెంజ్‌ను నిర్వహించగా గజ్వేల్‌కు చెందిన రుద్రమదేవి చోటోకాన్ కరాటే అకాడమీ నుండి 14 మంది విద్యార్థులకు చోటు దక్కిందని కరాటే కోచ్ దూలం కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో 1200 మంది పోటీదారులు పాల్గొని గతంలో రికార్డ్ అయిన రికార్డ్‌ను బద్దలు కొట్టారని తెలిపారు. గతంలో 7.86 లక్షల కిక్స్ రికార్డు కాగా, ఈ సంవత్సరం 8 లక్షల 86వేల 400 నమోదు చేసి ప్రపంచ రికార్డ్‌ను సాధించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో గజ్వేల్ నుండి రామకృష్ణ, రఘురాం, అక్షిత, భవిజ్ఞ, రిషిక, రాంచరణ్, తారుణ్య, మైత్రి, శ్రావణి, మనోజ్, తనోజ్, అభిరామ్, అర్షవర్ధన్, శ్రీహరిణిలు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించారని తెలిపారు. లిమ్మా బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు దక్కడానికి వారి కృషి, పట్టుదలే కారణమన్నారు.

## ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



చెక్కును అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్ రూరల్, నవంబరు 25, ప్రభాతవార్త:** మహిళా ఆర్థిక స్వావలంబనే ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామ రైతు వేదికలో వడ్డీ లేని రుణాలకు వడ్డీ రాయితీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం ఉందన్నారు. జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు 500 కోట్లు రుణాలు బ్యాంకు లింకేజీ ద్వారా అందించామన్నారు. 90 కోట్ల రూపాయలు ఇందిరా మహిళా శక్తి యూనిట్లకు ఖర్చు చేశామన్నారు. వడ్డీ లేని రుణాలకు వడ్డీ రాయితీ కోసం జిల్లాకు 8 కోట్ల 80 లక్షల రూపాయలను మహిళల అకౌంట్లో ఈరోజే జమ చేయడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 3,986 మంది మహిళలకు రెండు కోట్ల 86 లక్షలు అందించడం మంచి విషయం అన్నారు. మహిళలకు వడ్డీ లేకుండా రుణాలను 20 లక్షల వరకు ఇవ్వాలని సూచించారు. 20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు మహిళలకు అందిస్తే ఆర్థికంగా బలపడతారన్నారు. కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఎల్లయ్య,గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### అధికారులు ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి..

**నర్సాపూర్, నవంబరు 25, ప్రభాతవార్త :** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో నిల్వ ఉంచిన ఇసుక బజార్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక రవాణా, నిల్వలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, నిర్మాణ పనులకు ఇసుక కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇసుక రవాణా పూర్తిగా ఆన్‌లైన్ విధానం ద్వారానే అనుమతించాలనీ, ఎన్ని టిప్పర్లు ఏ ప్రాంతానికి ఇసుకను తరలిస్తున్నాయో వివరాలు స్పష్టంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ అనుమతులద్వారా పారదర్శకత పెరుగుతుందని,అక్రమ రవాణా తగ్గుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకం, రవాణాలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రతి టిప్పర్ కదలికపై సిస్టమ్ ద్వారా పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రజలకు అవసరమైన ఇసుక సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఇసుక వినియోగం పారదర్శకంగా సాగితే అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహిపాల్ రెడ్డి తాసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ల నియామకం

**దుబ్బాక, నవంబరు 25, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని దుబ్బాక, దౌల్తాబాద్, మిరుదొడ్డి, తొగుట మండలాల మార్కెట్ కమిటీల చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బల్వంతపూర్‌కు చెందిన కొంగరి రవిముదిరాజ్, దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఐలాపురం కనకయ్యయాదవ్, తొగుట మండల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చెరుకు విజయ్‌రెడ్డి(అమర్), మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బొమ్మెర సంయుక్తలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మహిళల సాధికారతతోనే రాష్ట్రాభివృద్ధి

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

**చౌటకూరు, నవంబరు 25, ప్రభాతవార్త:**
మహిళల సాధికారతతోనే రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా అన్నారు.మంగళవారం అందోల్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన 4039 మహిళా సంఘాలకు 4.52 కోట్లు వడ్డీ లేని రుణాల చెక్కులను సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ శివారులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో నిజమైన మార్పు వస్తుందన్నారు. జిల్లాలో 15909 సంఘాలకు రూ. 18.25 కోట్లను వడ్డీలేని రుణాలుగా అందచేశామన్నారు. మహిళలకు పావలా వడ్డి రుణాలను ప్రవేశపెట్టిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి సైతం సంఘాలకు మద్దతు నిచ్చారని గుర్తుచేశారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తోందన్నారు. ఆభయ హస్తం, ఆమ్ ఆద్మీ భీమా, గృహ జ్యోతి,ఆర్టీసి బస్సులోఉచిత ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలెండర్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ పంపుల కేటాయింపు, సన్న బియ్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రూపులకు భాగస్వామ్యం ఇస్తూ ప్రజా ప్రభుత్వంగా నిలుస్తోందన్నారు. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్‌గా అభివృద్ధి, సుల్తాన్‌పూర్‌లో జేఎన్టీయూ, నర్సింగ్, పాలిటెక్నిక్, మోడల్ కాళాశాలలఏర్పాటు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ఆప్ గ్రేడ్ ప్రాధాన్యత కొనసాగుతున్నదని వివరించారు. మండల, జిల్లా సమాఖ్యలు జాతీయ రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి ధరఖాస్తుఉ చేయాలని సూచిస్తూ, ఆ భూములై మహిళా సంఘాలు వ్యాపారాలు చేపట్టేందుకు రుణ సదుపాయ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్‌డిఓ జ్యోతి, అదనపు పీడి సూర్యారావు, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు పెరిషా, ఆర్‌డిఓ పాండు, డిపిఎం రమేష్‌బాబు, ఏపిఎం చంద్రశేఖర్, ఆత్మకమిటి చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, గుండన్న గారి శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, రాంరెడ్డి, ఈశ్వర్‌గౌడ్, గోవర్ధన్, రాజశేఖర్, కైసర్, రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కును అందచేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

# ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగాలి

### రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 25, ప్రభాతవార్త**
రాష్ట్రంలోని ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని మినిష్టర్ క్వార్టర్స్‌లో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన 7 మండలాల స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు 304 కోట్లు విడుదల కాగా, 7 మండలాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ మండలానికి సంబంధించి 445 మహిళా సంఘాలకు 46 లక్షల రూపాయలతో పాటు అక్కన్నపేట మండలానికి 754 మహిళా సంఘాలకు 85 లక్షలు, కోహెడ మండలానికి సంబంధించి 964 మహిళా సంఘాలకు కోటి 18 లక్షలు, చిగురుమామిడి మండలానికి సంబంధించి 821 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు, సైదాపూర్ మండలానికి సంబంధించి 703 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు, ఎల్కతుర్తి మండలానికి సంబంధించి 775 మహిళా సంఘాలకు రూ.74,42,00, భీమదేవరపల్లి మండలంలోని 867 మహిళా సంఘాలకు 85 లక్షల 16వేల రూపాయల చెక్కులు అందించినట్లు వివరించారు. మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న వడ్డీలేని రుణాలు మహిళా సాధికారతకు అభివృద్ధికి దోహద పడుతున్నాయన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలలు పెట్టేందుకు లోన్ కావాలన్నా బ్యాంకర్లు మహిళా మహిళా సంఘాల ద్వార ఇప్పించేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని, ప్రభుత్వం ఎన్ని కోట్లు అయినా లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. మహిళలకు ఇచ్చే లోన్ల వడ్డీని పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతీ మహిళా సంఘాల్లో చేరి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతీ మహిళకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిద్దిపేట డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, కరీంనగర్ డీఆర్డీవో శ్రీధర్, అడిషనల్ డీఆర్డీవో రవి కుమార్, అడిషనల్ డీఆర్డీవో హన్మకొండ వెంకటేష్, ఏంఎస్వోబిలు ఉన్నారు.



మహిళలకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

# పంచాయతీ ఎన్నికలకు మోగిన నగారా

### జిల్లాలో 508 సర్పంచ్‌లు, 4,508 వార్డులకు ఎన్నికలు

### మొదటి విడతలో గజ్వేల్, రెండో విడతలో సిద్దిపేట, మూడో విడతలో హుస్నాబాద్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో జిల్లాలో 508 గ్రామ పంచాయతీలు, 4,508 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మూడు విడతలుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. డిసెంబరు 11వ తొలి విడత, 14న రెండో విడత, 17న మూడో విడత పంచాయతీ పోరకు ఎన్నికలు నిర్వహించనున్నారు. జిల్లాలో ఎస్టీ మహిళకు 8, ఎస్టీ జనరల్ 14, ఎస్సీ మహిళ 41, ఎస్సీ జనరల్ 56, బీసీ మహిళ 61, బీసీ జనరల్ 75, జనరల్ మహిళ 122, జనరల్ 131 చొప్పున సర్పంచ్‌ల స్థానాలకు రిజర్వేషన్లు రెవెన్యూ అధికారులు ఖారారు చేశారు. మొదటి విడత ఎన్నికల నామినేషన్ల పర్వం ఈనెల 27 నుంచి ప్రారంభమై 29 వరకు కొనసాగుతుంది. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత నామినేషన్ల పర్వం 30 నుంచి ప్రారంభమై డిసెంబరు 3 వరకు కొనసాగుతుంది. మూడో విడత నామినేషన్ల పర్వం డిసెంబరు 3న ప్రారంభమై 5 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మొదటి విడతలో గజ్వేల్, రెండో విడతలో సిద్దిపేట, మూడో విడతలో హుస్నాబాద్ డివిజన్‌లలోని గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న, రెండో విడత పోలింగ్ డిసెంబర్ 14న మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న నిర్వహించనున్నారు. పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో పల్లెల్లో రాజకీయ సందడి మొదలైంది.




గ్రామ పంచాయతీ భవనం

# ఇచ్చిన హామీలను నిలబెట్టుకోని సిఎం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో మహిళా సంఘాలకు ఇచ్చిన ఒక్క హామీని నిలబెట్టుకోవడం లేదని...మహిళా సంఘాలకు ఆర్టీసి బస్సులు ఇస్తామన్నారు ఇప్పటి వరకు జిల్లాలోని మహిళ సంఘాలకు ఒక్క ఆర్టీసి బస్సు ఇవ్వలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం నియోజకవర్గంలోని 3129 స్వయం సహాయక సంఘాలకు 3,61,00,000 వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల కోసమే హుటాహుటీన చీరలను పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. 20పైసలకు వడ్డీలేని రుణమిచ్చి మిగిలిన 80 పైసలు ఎగబెట్టి మహిళలను మోసం చేస్తున్న ఘనత కాంగ్రెస్‌సర్కార్‌కే దక్కుతుందన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ మహిళా సంఘాలకు ఇస్తామని చెప్పి నేటికి 2 యేండ్లు కావాస్తున్న ఒక్క మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ ఎక్కడ కూడా పెట్టలేదన్నారు. మహిళ సంఘాలు 25 వేల కోట్ల రుణాలు తీసుకుంటే 5 వేల కోట్లకు మాత్రమే వడ్డీలేని రుణం వస్తుందన్నారు. కెసిఆర్ పండుగ పండగకి సంక్షేమ పథకాలు ఇస్తే రేవంత్‌రెడ్డి ఓట్ల కోసం సంక్షేమ పథకాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఆశపెట్టడం,ఆయాస పెట్టడం,మభ్యపెట్టడం మోసం చేయడం సిఎం రేవంత్‌రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. స్త్రీ నిధికి సైతం వడ్డీలేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాల పక్షన అసెంబ్లీలో మాట్లాడతానని వివరించారు. కెసిఆర్ ప్రతి బతుకమ్మ పండుగకి 18 ఏళ్లనిండిన కోటీ 30 వేల మంది మహిళలకు చీరలు అందిస్తే సిఎం రేవంత్ రెడ్డి 46 లక్షల మందికి మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో 3 లక్షల 83 వేల మంది మహిళలు ఉంటే లక్ష 99 వేల మందికి మాత్రమే చీరలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఎన్నికలు లేవు, చీరలు లేవు వడ్డీలేని రుణాలు లేవన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ఎక్కడైనా పండుగ వాతావరణం నెలకొందంటే అది మహిళలతోనే సాధ్యమన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జిల్లాలో విజయవంతంగా కొనసాగిస్తున్నామన్నారు. జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి చేసి వడ్డీలేని రుణాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం తదితరులు పాల్గొన్నారు.



వడ్డీలేని రుణాలను అందిస్తున్న హరీష్‌రావు, సిద్దిపేట కలెక్టర్ హైమావతి తదితరులు

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్

**న్యాల్‌కల్, నవంబరు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్‌సి) మంగళవారం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రతిభాశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి పరసరాలను పరిశీలించి ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న ల్యాబ్‌కు సంబంధించిన విషయాలను, డెలివరీ విషయాలను, వ్యాక్సినేషన్ వివరాలను రోగులతో, ఆసుపత్రి డాక్టర్, సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వచ్చేరోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని డాక్టర్, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్యామ్‌రావు, ఆసుపత్రి డాక్టర్ వైశాలి, సూపర్‌వైజర్ మార్త, ల్యాబ్ టెక్నిషియన్ గోపిరాజ్, సిబ్మంది మాణయ్య, మంజుల పాల్గొన్నారు.

## వలస కూలీలతో ముచ్చటించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్

**న్యాల్‌కల్, నవంబరు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పత్తి పంటను తెంపేందుకు వచ్చిన వలస కూలీలతో మంగళవారం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రతిభాశేఖర్ ముచ్చటించారు. ఎక్కడి ప్రాంతం నుంచో కూలీ పనులు చేసుకునేందు వచ్చిన కూలీలు రాత్రిళ్లు ఎక్కడ ఎలా బసచేస్తారని, సౌకర్యాలను ఎలా సమకూర్చుకుంటారని కూలీలతో అడిగి తెలుసుకున్నారు. రాత్రిళ్లు కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చలి కాలాన్ని చాలా జాగ్రత్తగా దాటవేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, జీపిఓ అశోక్ తదితరులు ఉన్నారు.

## అత్త తిట్టిందని అల్లుడు ఆత్మహత్య

**పాపన్నపేట, నవంబరు 25, ప్రభాతవార్త :** అత్త తిట్టడంతో అల్లుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాపన్నపేట మండలం కొత్తపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకరం... కొత్తపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది ఉమామహేశ్వర్(23) బాచారం గ్రామానికి చెందిన కర్రోల్ల దీపికను గతంలో మృతుడిపై ఫోక్స్ కేసు నమోదు కావడంతో ఇరు కుటుంబాల మధ్య సయోధ్య కుదిరి దీపికను వివాహం చేశారు. దీంతో ఇరువు దాంపత్య జీవితం సాగించేందుకు జీవనోపాధి కోసం భాగ్యనగరంలో పనిచేస్తున్నారు. క్రమంలో ఇరువురికి తరచూ గొడవలు చోటుచేసుచేసుకోవడంతో తిరిగి గ్రామానికి రావాలని ఇక్కడే పనిచేసుకొని జీవనం సాగించాలని కుటుంబీకులు తెలిపారు. దీంతో కొన్నిరోజుల క్రితం వచ్చి మెదక్ పట్టణంలో ఓ వ్యాపార కొట్టులో పనిచేస్తుండగా భార్య తరచూ గొడవపడేదని అంతేకాకుండా తన తల్లికి లేని పోనీ మాటలు చెప్పడంతో మృతుడి భార్య తల్లి వచ్చి అల్లుడిని తీవ్ర ఆగ్రహంతో అనరాని మాటలతో తిట్టడంతో మనోవేదనకు గురైన ఉమామహేశ్వర్ సోమవారం ఇంటినుండి బయటకు వెళ్లాడు. అయితే ఎంతకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు, మిత్రులు అర్ధరాత్రి వరకు వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. కాగా ఉదయం ప్రభుత్వ పాఠశాలలో స్టావెంజర్ పాఠశాలను శుభ్రం చేస్తున్న క్రమంలో మరుగు దొడ్డి పక్కన గల చెట్టుకు ఉరి వేసుకుని ఒక వ్యక్తి కనిపించాడు. వెంటనే అతడు గ్రామస్థులకు సమాచారం అందించాడు. కాగా మృతుడు ఉమామహేశ్వర్‌గా కుటుంబీకులు గుర్తించి వెంటనే పాపన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కాగా మృతుడికి భార్య దీపిక ఉన్నారు.

## జాతీయ రహదారిపై కారు బోల్తా..

### పలువురికి గాయాలు

**చౌటకూరు, నవంబరు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 161వ జాతీయరహదారిపై మంగళవారం ఒక కారు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో పలువరు గాయాలకు గురయ్యారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల ఇలాఉన్నాయి. సంగారెడ్డి నుంచి జోగిపేట వైపుకు వెళుతున్న (ఎంహెచ్ 48 సీసీ 7890) కారు వేగంగా వెళుతూ ప్రమాదానికి గురైంది. కారు ప్రమాదానికి గురైనట్లు తెలుసుకున్న జాతీయ రహదారి అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి కారును క్రేన్ సహాయంతో రోడ్డు నుంచి తొలగించారు.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

**కంగ్టి, నవంబర్ 25 ప్రభాతవార్త:** కంగ్టి మండలం రాజారాం తండా చౌరస్తాలో ఎస్సై దుర్గారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. ప్రధానంగా డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చోరీ కేసులో ఆరుగురి అరెస్ట్

### మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 25, ప్రభాతవార్త :** రైస్ మిల్‌లో జరిగిన చోరీ కేసులో ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రామాయంపేట పోలీసులు ఇటీవల దొంగల ధర్మారం గ్రామంలోని మహేశ్వరి బిన్ని రైస్ మిల్లో జరిగిన దొంగతనం కేసును వేగంగా ఛేధించి, మొత్తం 6 మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన పనిముట్లు మరియు ఒక గూడ్స్ కోరియర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. 18.11.2025 రాత్రి రైస్ మిల్ షట్టర్ తాళం పగలగొట్టి గుర్తుతెలియని దొంగలు కాపర్ వైర్లు, మోటార్లు, బ్యాటరీలు, ఎర్తింగ్ ప్లేట్లు తదితర విలువైన సామాగ్రిని రూ.25,000/ విలువ ఉన్న వస్తువులను దొంగిలించినట్లు ఫిర్యాదు నమోదైంది. రామాయంపేట ఎస్ఐ బాలరాజు దర్యాప్తులో భాగంగా సీసీ టీవి ఫుటేజీలను పరిశీలించి ఆధారాలను సేకరించారు. 24.11.2025 సాయంత్రం 6 గంటలకు రామాయంపేట-దొంగల ధర్మారం క్రాస్ రోడ్డుపై వాహన తనిఖీల సమయంలో ఎమ్ హెచ్ 05 ఎఫ్‌జె 8823 గూడ్స్ వాహనంలో అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న 6 మందిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో, వారు రామాయంపేట కేసు సహా చేగుంట, మెదక్, తూప్రాన్, మనోహరాబాద్, శివంపేట, గౌరారం ప్రాంతాల్లో మొత్తం 8 దొంగతనాలకు పాల్పడ్డట్లు ఒప్పుకున్నారు. దొంగిలించిన వస్తువులను మేడ్చల్‌లోని ఒక స్క్రాప్ షాప్‌కు విక్రయించినట్లు తెలిపారు. పరారీలో ఉన్న మరో 3 గురు నిందితుల కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయని అన్నారు. స్వాధీనం చేసిన వస్తువులు,ఎమ్‌హెచ్ 05 ఎఫ్‌జె 8823 గూడ్స్ వాహనం, కట్టింగ్ మెషీన్లు, రంచీలు, ఇనుము రాడ్లు, స్క్రూ డ్రైవర్లు, సుమారు 2 కిలోల కాపర్ వైర్లు, రూ.610/ నగదు, 6 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసిన మొత్తం వస్తువుల విలువ సుమారు రూ.10,00,000 ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. కేసును వేగంగా ఛేధించినందుకు తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్, రామాయంపేట సీఐ ఏ.వెంకట రాజా గౌడ్, ఎస్ఐ, బాలరాజు, కానిస్టేబుల్‌లు నాగబుషణం, బాస్కర్లను జిల్లా ఎస్పీ అభినందించారు.




వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ శ్రీనివాస్‌రావు



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి

## స్వాతంత్ర్య సాధనకు స్ఫూర్తి 'వందే మాతరం'

### -బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి

**సంగారెడ్డి టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సాధనకు ప్రజల్లో బంకిం చంద్ర చటర్జీ 150 ఏండ్ల క్రితం రచించిన వందేమాతర గీతం ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి, జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డిలు అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని బైపాస్ రోడ్డులోని శివాజీ చౌక్ వద్ద బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, వందే మాతరం 150 జిల్లా కన్వీనర్ పవన్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో వందేమాతరం గీతం రచ్చించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్బంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సామూహికంగా వందే మాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్బంగా రాణి రుద్రమ దేవి, గోదావరి అంజిరెడ్డిలు మాట్లాడుతూ బ్రాటిష్ వారిని ఇక్కడి నుంచి పారద్రోలేందుకు వందే మాతర గీతం ముందు వరుసలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వర్‌రావుఉ దేశ్‌పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్‌రావు, రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, పోచారం రాములు, జిల్లా కార్యదర్శులు నాగరాజు, రవిశంకర్, పట్టణ అధ్యక్షులు వాసు, విజయ్, మురళీధర్‌రెడ్డి, గురునాథ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ : పిడి మాణిక్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబరు 25, ప్రభాతవార్త :** పట్టణ శివారులో పంపిణీ చేయగా మిగిలిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు త్వరలో అందజేస్తామని పీడీ మాణిక్యం తెలిపారు. మంగళవారం ఆయన రామాయంపేటకు విచ్చేసి ఇక్కడి డబుల్ బెడ్‌రూమ్ క్వార్టర్స్‌ను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు దరఖాస్తు చేసిన వారందరిపై సమగ్ర సర్వే నిర్వహించి, పారదర్శకంగా డ్రా పద్ధతిలో ఇళ్లను కేటాయిస్తామని వెల్లడించారు.గతంలో ఇళ్లు పొందినవారు నివాసం ఉండకపోయిన, లేక అద్దెకు ఇచ్చినా, విక్రయించిన చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇళ్లు అందించాలన్న లక్ష్యంతో చర్యలు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఆయన వెంట రెవెన్యూ ఆర్‌ఐ గౌస్, ఏఈ అరవింద్ ఉన్నారు.

## సొసైటీ డబ్బులు వెంటనే రికవరీ చేయాలి



మాట్లాడుతున్న పల్లె రామచంద్రగౌడ్

**రామాయంపేట, నవంబరు 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోనాపూర్ సహకార సొసైటీలో భారీ ఆర్థిక అవకతవకలకు గురైన రూ.1 కోటి 65 లక్షల రూపాయలను అధికారులు త్వరగా రికవరీ చేయాలని సొసైటీ డైరెక్టర్లు నందు మైపాల్ రెడ్డి, మామిడి సిద్ధరాములు, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ, సభ్యుల చెమటచిందించిన ధనాన్ని ఇలా దోపిడీ చేయడం అత్యంత భయంకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్వినియోగం జరిగిన మొత్తం రూపాయలను వెంటనే.. త్వరగా.. రికవరీ చేయాల్సిందిగా ఉన్నతాధికారులను వారు డిమాండ్ చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్ కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజల నిధులను లూటీ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని హెచ్చరించారు. డిఫాల్టర్‌లపై కఠినమైన ,చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. సొసైటీ నిధుల దుర్వినియోగం దేశ చట్టం ఎదుట ఘోర నేరమని, దుర్వినియోగం చేసిన డబ్బుల మొత్తాన్ని తక్షణమే సొసైటీ ఖాతాలో జమ చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.

## టేక్మాల్ ఎస్ఐగా అరవింద్ కుమార్

**టేక్మాల్, నవంబరు 25, ప్రభాతవార్త :** టేక్మాల్ ఎస్సైగా అరవింద్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు టేక్మాల్ లో పని చేసిన ఎస్సై రాజేష్ అవినీతి నిరోధశాఖకు చిక్కడంతో ఆయన జైలు పాలైన విషయం తెలిసిందే. ఎన్నికల నేపథ్యంలో రామాయంపేటలో నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సమిష్టి కృషి అవసరమని ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

## మండలంలో ఇందిరమ్మ చీరెల పంపిణీ



కొత్తపల్లిలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల నవంబరు 25 ప్రభాతవార్త :** మండలంలో మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొదట కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించి అనంతరం అన్ని గ్రామాలలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమం ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధికారి ఉమాదేవి, ఏపిఎం నరేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, మద్ది వీరారెడ్డి, గోవర్ధన్ గౌడ్, విజయ్ కుమార్, పడమటి మహిపాల్ రెడ్డి,ఆకుల ఆంజనేయులు, బాలు గౌడ్,కిరణ్ కుమార్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారాల అభివృద్ధికి టీబేస్ కృషి అభినందనీయం

### డిఎస్‌పి సైదానాయక్

**జహీరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** బంజారాల అభివృద్ధికి టీబేస్ చేస్తున్న కృషి అభినందనీయమని డిఎస్‌పి సైదానాయక్ అన్నారు. మంగళవారం జహీరాబాద్‌లోని హైజింగ్ బోర్డ్ కాలనీలో టీబేస్ డివిజన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి డిఎస్‌పి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.పేద బంజార విద్యార్థులను ప్రభుత్వంతో పాటు బంజారాల్లో అభివృద్ధి చెందినవారు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.కార్యక్రమంలో అధికారులు, టీబేస్ నాయకులు పి దశరథ్, డాక్టర్ తులసిరామ్‌రాథోడ్, మంజ్యా నాయక్, ఆర్జున్ చౌహాన్, కోర్టు పిపి సుభాష్ రాథోడ్, మారుతి రాథోడ్, శ్రీనివాస్, రామేష్ బానోత్, హీరాలాల్ చౌహాన్, దేవిసింగ్ రాథోడ్, తుకారామ్‌చౌహాన్, హన్మంత్‌పవార్, హీరు రాథోడ్, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డిఎస్‌పి సైదానాయక్

# మహిళల ఉన్నతే ప్రభుత్వ లక్ష్యం

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త):** తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ఐఓసి కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ చీరలు ధరించి వచ్చిన మహిళలను చూస్తే సంతోషంగా ఉందన్నారు. నేను కలెక్టర్‌గా విధుల్లో చేరిన తర్వాత మహిళలతో చాలాసార్లు సమావేశం కావడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీలేని రుణాల పంపిణీ ఇతర కార్యక్రమాల్లో మహిళలందరినీ కలువడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. సిద్దిపేట జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు డిసెంబర్ 2023 నుండి ఆగస్టు 2024 వరకు గల 28.97 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే సెప్టెంబర్ 2024 నుండి సెప్టెంబర్ 2025 వరకు రూ.15.59 కోట్లు వడ్డీలేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ 1,99,624 చీరలు పంపిణీ చేయగా, 26721 కొతనత రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, 74386 మందిని కొత్తగా చేర్చడం జరిగిందని, అదనంగా 446.32 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు బరోసా లాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఉచిత బస్సు సౌకర్యాన్ని 7.20 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని, రూ.240.87 కోట్ల రవాణా ఖర్చు ప్రభుత్వం భరించిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు అందరూ లబ్ధి పొంది భవిష్యత్తులో ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చెందాలని తెలిపారు.స్వయం సహాయక సంఘాలు కలిసి మెలిసి సంక్షేమ ఫలాలు పొంది అందరూ లబ్ధి చెందాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, జిల్లా సమాఖ్య మహిళా అధ్యక్షురాలు రేణుక, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వంటిమామిడి ఏఎంసి చైర్మన్ విజయ మోహన్, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.



మహిళలకు చెక్కులను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

# ధాన్యం కొనుగోళ్లలో నిరక్ష్యం చేయొద్దు

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నర్సాపూర్, నవంబరు 25 , ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోళ్లలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిరక్ష ్యం చేయొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు మంగళవారం నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్బంగా నిర్వాహకులు రిజిస్టర్ లను సరిగ్గా మెయింటైన్ చేస్తున్నారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేసారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూకొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తేమ శాతాం రాగానే కొనుగోలు చేయాలనీ, వెంటనే ట్యాగ్ చేసిన మిల్లు లకు తరలించాలన్నారు. ధాన్యం వివరాలువెంటనే ట్యాబ్ లో ఎంట్రీ చేసి... రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతా లోకి నగదు జమ అయ్యేలా చూడాలన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ కి... ఇప్పటివరకు 57,051 మంది రైతుల నుండి 2,14,856.640 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 347.56 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. సన్నధాన్యం విషయంలో 5008 రైతులకు రూ 11.56 కోట్ల బోనస్ చెల్లింపు పూర్తి చేశామని తెలియజేశారు.అనంతరం నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన సేవలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో ఆర్డీవో మహిపాల్ రెడ్డి తహసీల్దార్, శ్రీనివాస్ ఎంపీడీవో మధులత పంచాయతీ కార్యదర్శి అంగన్వాడి టీచర్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

# స్థానిక ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, నవంబరు 25, ప్రభాతవార్త :** పకడ్బందీగా ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పకడ్బందీగా, ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్నివిధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి డీఎల్‌పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓ లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను పాటిస్తూ విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని,ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు.బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీ.ఈ.ఓ ఎల్లయ్య, ల్లా పంచాయతీ అధికారి యాదయ్య, నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలోని గ్రామపంచాయతీలకు మూడు దశల్లో ఎన్నికలు జగన్ ఉన్నాయి మూడు దశల కు సంబంధించిన మండలాల వివరాలు ఇలా ఉన్నాయి

మొదటి దఫాలో జిల్లాలోని అల్లాదుర్గ్, టేక్మాల్, రేగోడ్, హవేలీ ఘనాపూర్, పాపన్నపేట, శంకరంపేట (ఏ)

రెండవ దఫాలో....తూప్రాన్, మనోహరాబాద్, చేగుంట, నర్సింగ్, రామాయంపేట, నిజాంపేట, శంకరంపేట (ఆర్), మెదక్

మూడవ దఫాలో...నర్సాపూర్,చిలప్చెడ్, కౌడిపల్లి, కొల్చారం, శివ్వంపేట, వెల్దుర్తి, మాసాయిపేట

## మహిళలకు వడ్డీలేని రుణాలు పంపిణీ

### పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టిజిఐఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 25 ప్రభాతవార్త :** పట్టణంలోని పాత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టిజిఐసిసి చైర్మన్ శ్రీమతి నిర్మలజగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన ఎస్‌హెచ్‌జి గ్రూపులకు 314.31 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. టిజీఐసీసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధికి మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి నినాదంతో వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి, అదనపు డిఆర్డిఓ సూర్యారావు , ఆత్మ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను మహారాణులుగా చేయడమే కాంగ్రెస్ లక్ష్యం : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, నవంబరు 25 ప్రభాతవార్త** పట్టణంలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ నందు మంగళవారం మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారని ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి వడ్డీ రాయితీ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఇందిరా మహిళా శక్తి వడ్డీ రాయితీ పంపిణీలో బాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మండలంకు వచ్చిన రూపాయలు 1.నారాయణఖేడ్ మండలానికి 78,77000 రూపాయలు, 2. మానూర్ మండలనికి 32,34000 రూపాయలు 3. నగల్ గిద్ద మండలనికి 22,28000 రూపాయలు 4.సిర్గాపూర్ మండలనికి 39,08000 రూపాయలు5, కంగ్టి మండలనికి 35,37000 రూపాయలు 6,కల్హేర్ మండలానికి 4881000 రూపాయలు 7,శంకరం పేట్ మండలానికి 53,13000రూపాయలు మండలాలకు మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ పై చెక్కులను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి చేశారు. నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రైతుల పేదల పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి సాధించేందుకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, గ్యాస్ సబ్సిడీ, సన్న బియ్యం, ఉచిత కరెంటు, వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళ శక్తి చీరలు,తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నదని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు. మహిళలు ఒకే పనికి పరిమితం కాకుండా, అని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మహిళల పేరు మీదనే కల్యాణ లక్ష్మి, ఇందిర మహిళా శక్తి చీరల వంటి పథకాలు అందిస్తుందన్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు వడ్డీ లేని రుణాల రాయితీ కింద 30 కోట్ల 50 లక్షలు చెక్కును అందించడం జరిగింది అన్నారు. మహాలక్ష్మి పథకం కింద 04 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయగా 200 కోట్ల రూపాయలు మహిళలు లబ్ధి పొందడం జరిగిందన్నారు. అలాగే గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ సౌకర్యం పై 28 కోట్ల 65 లక్షల రూపాయలు లబ్ధిదారుల జీరో అకౌంట్ లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు అన్ని మండలాల ఎమ్మార్వో, మండలాల ఏపీఎంలు, మహిళా సంఘాల సభ్యులు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మహిళా శక్తి వడ్డీ రాయితీ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి.



మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

## వివాదాస్పద గుడిని కూల్చిన మున్సిపల్ అధికారులు

### గుండన్నపల్లి గ్రామస్తుల ఆందోళన

**గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గుండన్నపల్లి రింగ్‌రోడ్డు వద్ద ఓ ప్రైవేట్ భూమిలో గత 50 సంవత్సరాల నుండి నల్లపోచమ్మ దేవాలయం ఉన్నదని గుండన్నపల్లి గ్రామస్తులు గత ఐదు సంవత్సరాల క్రితం నూతనంగా గుడిని నిర్మిస్తామని అనుకోగా ఆ భూమి పట్టాదారుడు నా భూమిలో దేవాలయం లేదని, గుడి నిర్మాణం చేయడానికి వీలులేదని ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. దీంతో ఐదు సంవత్సరాల నుండి గుడి నిర్మాణం పూర్తి కాకపోవడంతో పాటు కాలయాపన జరిగింది. పది రోజుల క్రితం ప్రైవేట్ భూమిలో మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్నారని ఉన్నత న్యాయస్థానం అట్టి నిర్మాణాన్ని కూల్చివేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో మున్సిపల్ అధికారులు సోమవారం ప్రైవేట్ భూమిలో నిర్మిస్తున్న ఆలయ నిర్మాణాన్ని కూల్చివేశారు. దీంతో గుండన్నపల్లి గ్రామస్తులు ఒక్కసారిగా ఆగ్రహానికి గురై మంగళవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో మున్సిపల్ కమిషనర్‌పై ఫిర్యాదు చేశారు. అనంతరం గుండన్నపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా ఆ భూమిలోనే నల్లపోచమ్మ దేవాలయం ఉందని, గ్రామస్తులు కలిసి పూజలు, పండుగలు చేసేవారమని, అలాంటి దేవాలయాన్ని కూల్చడం సరైందికాదన్నారు. గతంలో ఏ వ్యవసాయ భూమిలో అయినా నల్లపోచమ్మ, ఎల్లమ్మ అమ్మవార్ల ఆనవాళ్లు ఉండేవని, అలాంటి దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం తప్పా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ నుండి రింగ్‌రోడ్డు వద్దకు వెళ్లి అక్కడ విలేకరులతో మాట్లాడుతుండగా పట్టాదారుకు సంబంధించిన వారితో గ్రామానికి చెందిన కొందరు మహిళలకు వాగ్వివాదం జరిగింది. అక్కడే ఉన్న సిఐ ఇరు వర్గాలను శాంతింపజేసి పంపించేశారు. ఇదిలా ఉండగా బిజెపి నాయకులు, భజరంగ్ దళ్ నాయకులు గుండన్నపల్లి గ్రామస్తులకు మద్దతు పలికి గుడి నిర్మాణాన్ని అడ్డుకోవడం మంచిపద్ధతి కాదని హెచ్చరించారు.

## లక్ష్మీబాయికి కారు తాళాలు అందచేసిన ఎంపి శెట్కార్



లబ్ధిదారులకు కారు తాళాలు అందచేస్తున్న ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్

**జహీరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని శేఖాపూర్ గ్రామం పంచాయితీ పరిధిలోని జమాలా తండాకు చెందిన మెగావత్ లక్ష్మీబాయికి పట్టణంలోని ఎస్‌వి కన్వెన్షన్ హాల్‌లో ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ కారు తాళాలను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం డిఆర్‌డిఎ-ఆర్‌ఎస్‌ఈటిఏ సమన్వయంతో ఆర్‌ఎస్‌టిఐ ట్రైనింగ్ సెంటర్‌లో 33మంది అభ్యర్థులక నైపుణ్యశిక్షణి ఇచ్చిన విషయం విధితమే. ఎస్‌టి వర్గానికి చెందిన ఇద్దరు అభ్యర్థులకు కార్ లోన్ పథకం కింద మంజూరు చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### వరి కొయ్య కాళ్లను కాల్చడం వల్ల

## భూసారానికి దెబ్బ : ఎవో ఝాన్సీ

**వెల్దుర్తి, నవంబరు 25, ప్రభాతవార్త:** గ్రామాల్లో వరి పండించే రైతులు కోత అనంతరం వరి కొయ్యకాళ్లను కాల్చడం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా భవిష్యత్‌తరాలకు వ్యవసాయం ప్రశ్నార్థకం చేసి అనేక నష్టాలు పొంచి ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ అన్నారు.మంగళవారం ఆమె మండలంలో కోత కోసిన పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ వరి కొయ్యకాళ్ళను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని అలాగే సూక్ష్మ జీవులు పురుగులు నశించి పోతాయని అన్నారు. పొలం పై పొర గట్టిగా మారి నీరు భూమిలోకి ఇంకే గుణాన్ని పూర్తిగా కోల్పోతుందని దట్టమైన పొగ కారణంగా వాతావరణం కాలుష్యం పెరిగిప్రజల శ్వాస కోశఅనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు కలియ దున్నితే ఎన్నో ప్రయోజనాలున్నాయని వరి కొయ్య కాళ్ళను కలియదున్ని అందులో సింగిల్‌సూపర్ ఫాస్పెట్ వేయాలని అప్పుడే వరి కొయ్యకాళ్ళు కలియదున్నడం వల్ల సేంద్రీయ వాతారణం పెరిగి 5 నుండి 10 శాతం పెనిగే అవకాశముందన్నారు. దుక్కిదున్నే సమయంలో సూపర్ ఫాస్పెట్ చల్లి అవశేశాలు రెండు వారాలు మురిగి పోషకాలు అందుబాటులోకి వస్తాయని డిఏపి వాడకం సగం వరకు తగ్గుతుందన్నారు.కలియ దున్నడం వల్ల దాదాపు టన్ను ఎరువు తయారవుతుందని మొక్కలు రెండు నుండి నాలుగు శాతం నత్రజని అందుతుందన్నారు. అందుకు రైతులు వ్యవసాయ అధికారులచేత తగు సూచనలు తీసుకొని వద్యవసాయ కార్యక్రమాలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మజీద్, సాయికిరణ్, ఉత్తం ,చంద్రవేణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో వైద్య శిబిరం

**వర్గల్, నవంబరు 25 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థినులకు వైద్యులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అవసరమైన విద్యార్థులకు మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీన, ఎన్.మహేష్, ఎం.మాణిక్యమ్మ, ఎస్.లత, జి.శ్రావణి, కళాశాల ప్రధానాధ్యాపకులు డాక్టర్ గడ్డం భాస్కర్‌రావు, ఉప ప్రధాన అధ్యాపకులు పి.గోవిందరావు, కళాశాల హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, పూజిత, ఏటిపి వర్జినిదేదీప్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం

### సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ నవంబర్ 25, ప్రభాతవార్త:** జిల్లాలోని బీసీ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ హాస్టల్స్‌ను మరింత మెరుగుపర్చడంలో కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సంగారెడ్డిలోని బీసీ అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని బాలుర వసతి గృహం విద్యార్థులకు, హాస్టల్‌గడ్డ బీసీ బాలికల వసతి గృహం విద్యార్థులకు కిర్బీ సంస్థ, సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, స్కూల్ బ్యాగులు, ట్రంక్ బాక్సులను, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి విద్యార్థులకు అందజేశారు. జిల్లా లోని 34 బిసి హాస్టల్ విద్యార్థులకు కిర్బీ సంస్థ సిఎస్ఆర్ నిధులు ద్వారా అందించిన స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు గ్లాసులు, స్కూల్ బ్యాగులు, ట్రంక్ బాక్సులు వంటి వస్తువులను జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల విద్యార్థుల కోసం నాణ్యమైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. అయితే సమాజం, సంస్థలు బాధ్యతగా ముందుకు వస్తే విద్యార్థుల భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమాధికారి జగదీశ్ కిర్బీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రాజ మహేంద్ర, హెచ్‌ఆర్ నాగరాజు, వార్డెన్ గౌసుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

## శారీరక ఎదుగుదలకు క్రీడలు దోహదం : ఎంఇవో

**చిన్నకోడూరు, నవంబరు 25,ప్రభాతవార్త :** క్రీడలు విద్యార్థులలో జట్టు కృషి క్రమశిక్షణ పోటీతత్వాన్ని ప్రోత్సహిస్తాయని ఎంఈవో పి.తిరుపతి అన్నారు. మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ పిఎం శ్రీ ఆదర్శ పాఠశాల, కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే క్రీడ పోటీలలో ఆయన మంగళవారం పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ఎదుగుదల వ్యక్తిత్వ వికాసానికి సామాజిక నైపుణ్యాలకు క్రీడలు ఎంతో తోడ్పడతాయన్నారు. రెండు రోజుల పాటు వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, అథ్లెటిక్(పరుగు పందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్, క్రీడలు నిర్వహిస్తున్నారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి సత్కరిస్తున్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా పనిచేస్తా : ఎమ్మెల్యే



వడ్డీలేని రుణాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

**చేర్యాల, నవంబరు 25, ప్రభాతవార్త :** రాజకీయాలకతీతంగా పని చేస్తానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ముస్త్యాల గ్రామంలోని రైతువేదికలో చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూళిమిట్ట మండలాల్లో 1541 స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను ఎమ్మెల్యే పల్లా, జిల్లా కలెక్టర్ హైమావతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ వడ్డీలేని రుణాలు రూ.5లక్షల కంటే ఎక్కువ పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## మంత్రులను కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తూంకుంట ఆంక్షరెడ్డి

**గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన తూంకుంట ఆంక్షరెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిలు మంగళవారం రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క, ఎమ్మెల్యే రాజాసింగ్‌ఠాకూర్‌లను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చేలా కృషి చేయనున్నట్లు మంత్రులకు తెలిపినట్లు పేర్కొన్నారు. వారి వెంట మాజీ ఎంపిపి మోహన్, పత్తి పర్యవేక్షణ కమిటీ సభ్యుడు శివారెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలి

### -సిద్దిపేట సిపికి వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు



సిపి విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త):** పట్టణంలోని సంగాపూర్ రోడ్డులో వైన్స్ ఏర్పాటు జరుగుతుందని, ప్రజలకు ఇబ్బంది కలిగించే మద్యం దుకాణాల స్థలాలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్‌కుమార్‌కు బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ సంగాపూర్‌రోడ్డులో సంతోషి మాత దేవాలయం,ఐటిసి సముదాయం, బాలికల ఎడ్యుకేషన్‌హబ్, ప్రజలు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసుకునే గ్రౌండ్ ఉన్నాయని, వీటికి దగ్గరలోనే వైన్స్ నిర్మాణం జరుగుతుందని, ఇలా జరగడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. గతంలో పిడిచెడ్ రోడ్డులో జన నివాసాల మధ్య వైన్స్ ఉండడం వల్ల అక్కడ మందు తాగి ఓ వ్యక్తి చేసిన సంఘటన వల్ల చాలా గొడవలు జరిగాయని, అదే సంఘటన దృష్టిలో ఉంచుకొని అధికారులు నివాసాలు, దేవాలయాలకు దగ్గరలో వైన్స్‌లు లేకుండా చూడాలని వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వెంకట్‌రెడ్డి, కమ్మరి శ్రీనివాస్‌చారి, సురేష్, శివకుమార్, నాయిని సందీప్, బారు అరవింద్, మంకిడి స్వామి తదితరులు ఉన్నారు.

## ఆకునూరులో కళాజాత

**చేర్యాల, నవంబరు 25, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే సేవల గురించి ఐసిడీఎస్, రిలయాన్స్ ఆధ్వర్యంలో కళాజాత కార్య క్రమాన్ని నిర్వహించారు. సోమవారం రాత్రి మండలంలోని ఆకునూరు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు అందించే పౌష్టికాహారం గురించి తల్లి, పిల్లల పట్ల ఆరోగ్యం టీచర్లు చేసే సేవల గురించి కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రిలయాన్స్ పౌండేషన్ సాయి,సిబ్బంది,ఐసిడీఎస్,సిడిపివో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆకునూరులో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# విద్యుత్‌షాక్‌తో మృత్యువాత పడుతున్న మూగజీవాలు

- నెలరోజుల వ్యవధిలో మూడు గేదెలు మృతి.. ప్రమాదాలకు కారణాలు గుర్తింపు
- డివిజన్ పరిధిలో ప్రమాదకరంగా 665 ట్రాన్స్‌ఫార్మర్లు
- వాటి మరమ్మతులకు రూ.5 కోట్ల ప్రతిపాదనలు * జోగిపేట ట్రాన్స్‌కో డిఇ శ్రీనివాస్





మాసానిపల్లికి వెళ్లే రోడ్డుపక్కనే ఫెన్సింగ్‌లేని ట్రాన్స్‌ఫార్మర్.. జోగిపేట ట్రాన్స్‌కో డిఇ శ్రీనివాస్

**జోగిపేట, నవంబరు 25, ప్రభాతవార్త:** ఒక పనిచేస్తే ముందు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పనులు జరిపిస్తే అన్నివిధాలుగా సురక్షితంగా ఉంటుంది. కానీ జోగిపేటలో స్కోర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రమాదాల గురించి పెద్దగా పట్టించుకోకుండా ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్లు ఇప్పుడు ఎత్తు తగ్గటంలో మూగజీవాలు బలవుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ విపరీతంగా గడ్డిపెరగటంతో వాటిని మేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మూగజీవాలు బలవుతున్నాయి. ఒక్క జోగిపేటలోనే నెలన్నర వ్యవధిలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద విద్యుత్‌షాక్‌గురై మూడు గేదెలు మృత్యువాత పడ్డాయి. పిరగారి శ్రీనివాస్, సుధాకర్, కుమ్మరి మహేశ్‌లకు చెందిన గేదెలు ఇటీవలే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఉన్న గడ్డిని మేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు షాక్‌కు గురై చనిపోయాయి. దీంతో రైతులు విద్యుత్ అధికారుల తీరుపట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఎలాంటి కంచెలు ఏర్పాటు చేయకపోవటం, అలాగే ఉంచిన గద్దెలు మరీ తక్కువఎత్తులో ఉండటమే ప్రధానంగా ప్రమాదాలు జరగడానికి కారణమౌతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మూగజీవాల ప్రాణాలంటే విద్యుత్ అధికారులకు లెక్కలేదా అనే విమర్శలు చేస్తున్నారు. వీటిస్థానంలో ఎవరైనా వ్యక్తులు చనిపోతే అపుడు పరిస్థితి ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. అందుకని సాధ్యమైనంత త్వరగా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ ప్రమాదాల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### డివిజన్ పరిధిలో రూ.5 కోట్లతో ప్రతిపాదనలు

విద్యుత్ ప్రమాదల నియంత్రణకు అవసరమైన కార్యాచరణ చేపడుతున్నామని జోగిపేట డివిజన్ ట్రాన్స్‌కో డిఇ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం ప్రజా బాట కార్యక్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఉన్న పొదలను, మొక్కలను సిబ్బంది,అధికారులు తొలగిస్తున్నారని చెప్పారు. డివిజన్ పరిధిలో ప్రమాదాలకు అవకాశం ఉన్న, కిందకు విద్యుత్ వైర్లు వంగి ఉన్న 1655 స్తంభాలను గుర్తించామని, 555 విరిగిన కరెంటు స్తంభాలు గుర్తించినట్లు తెలిపారు. అంతేకాకుండా తక్కువ ఎత్తులోఉన్న 665 ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించామని, వీటిఎత్తును ఆరు ఫీట్లకు పెంచనున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడైనా కట్టెలమీదుగా కరెంటు తీగలున్నచోట్ల వెంటనే కరెంటు స్తంభాలు అమరుస్తున్నామని అన్నారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ఈ పనులు పూర్తి చేయడానికి మొత్తం రూ.5కోట్లు అవసరమౌతాయని, అందుకు ప్రతిపాదనలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపినట్లు ఆయన తెలిపారు.

### క్రాప్‌హాలిడే సమయంలోనే మరమ్మతులకు అవకాశం

ప్రస్తుతం వేసిన పంట చేతికొచ్చి, పంటపొలాలు ఖాళీగా ఉన్న సందర్భంలో ఇపుడే మరమ్మతులు చేపట్టడానికి సులువుగా ఉంటుందని డిఇ శ్రీనివాస్ తెలిపారు. రెండు నెలలు గడిస్తే మళ్లీ పంటలు వేసుకుంటే అపుడు మరమ్మతులు చేయడానికి ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. ప్రమాదాల నియత్రణకు తాము పంపిన ప్రదిపాదనల ప్రకారం నిధులు మంజూరవగానే అవసరమైన పనులను వేగవంతంగా చేపడతామని ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

## బిసి రిజర్వేషన్‌లపై చిత్తశుద్ధి ఏది...!?

### బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్‌గౌడ్

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించిందని బిఎస్పి నియోజకవర్గ ఇన్‌చార్జీ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అహంకారపు వైఖరితో వచ్చే సర్పంచ్ ఎన్నికలలో 22 శాతం నుంచి 26 బీసీలకు రిజర్వేషన్లు తక్కువ చేసి ఎన్నికలకు వెళ్లడం బీసీ సమాజాన్ని మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటరీ మెంబర్ ప్రైవేట్ బిల్‌గా తీసుకుని వెళ్లి పార్లమెంట్లో అన్ని పార్టీల మద్దతుతో ప్రవేశపెట్టడంతో పాటు అఖిలపక్ష పార్టీలను ప్రధానమంత్రి మోడీ దగ్గరికి తీసుకుని వెళ్తే శీతాకాల సమావేశంలో బిజెపి మద్దతు ఇస్తుందా లేదా అనే విషయం దేశ ప్రజలకు తెల్దమౌతుందన్నారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో బీసీలు ఓటు వేయకుండా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు విక్రంతో పాటు తదితరులు ఉన్నారు.

## ములుగులో మహిళలకు చీరెల పంపిణీ

**ములుగు, నవంబరు 25 (ప్రభాతవార్త):** మండలంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఏపిఎం ఆనంద్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు మండలంలో చీరల పంపిణీని వంద శాతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం సూచించిన మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి చీరలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## బిసిలకు తీవ్ర అన్యాయం : కొమ్ము ఉమేష్‌యాదవ్

**గజ్వేల్ టౌన్, నవంబరు 25 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ జివో 46 ప్రకారం బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందని బిసి సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్ అన్నారు. మంగళవారం గజ్వేల్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన డెడికేషన్ కమీషన్ తప్పుడు లెక్కల కారణంగా బిసి జనాభాను తక్కువ చేసి చూపించడం వల్ల కనీసం గ్రామాలలో సర్పంచ్, వార్డుమెంబర్లకు బిసి రిజర్వేషన్ లేకుండా విడుదల చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పులను వెంటనే సరిదిద్దుకోవాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ జరిగిన తర్వాతనే ఎన్నికలకు వెళ్ళాలని లేదంటే బిసిలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజు, కన్నయ్యయాదవ్, శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ

**గజ్వేల్ టౌన్, నవంబరు 25 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం తొడుపునూరి శారద కాశీనాథ్ దంపతుల సౌజన్యంతో పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, నాచారం దేవాలయ డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ అందరికి హనుమాన్ స్వామి అనుగ్రహం ఉండాలని ప్రతి మంగళవారం దాతల సహకారంతో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఇటీవల భగవద్గీత శ్లోకాలు ఆన్‌లైన్‌లో మైసూర్ పీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న తొడుపునూరి శారద 700 శ్లోకాలు కంఠస్థం చేసి గోల్డ్‌మెడల్ సాధించిన సందర్భంగా వారిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు దొంతుల సత్యనారాయణ, సిరిపురం సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, గంగిశెట్టి ఉమేష్, రమేష్, గందె సంతోష్, మహిళా విభాగం నాగమణి, కైలాస స్వాతి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

## చెరుకు రైతులకు రూ. 500 బోనస్‌కు కృషి

### ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

**జహీరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** చెరుకును పండిస్తున్న రైతులకు మద్దతు ధరతోపాటు అధనంగా 500 రూపాయల బోనస్ అందించేందుకు కృషి చేస్తానని ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మూడు రోజుల క్రితమే రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి సిడిసి చైర్మన్, కాంగ్రెస్ నాయకులతో కలిసి తీసుకుపోయామని, చెరుకు రైతుల సమస్యలపై కమిటిని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు. వరికి బోనస్ ఇచ్చినట్లుగానే చెరుకు పంటకు సైతం బోనస్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జహీరాబాద్ పట్టణ సమీపంలోని అల్లాన కర్మాగారం వద్ద గల ప్రభుత్వ భూమిపై రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ఆనందం వ్యక్తం చేశారు. 52 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇల్లు లేని పట్టణానికి చెందిన నిరుపేదలకు స్థలాన్ని కేటాయించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్‌రెడ్డి, సిడిసి చైర్మన్ మోబిన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి, అశోక్ అప్పారావు, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ పేరుతో బిసిలకు ద్రోహం

### -జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి

**గజ్వేల్ టౌన్, నవంబరు 25 (ప్రభాతవార్త):** కామారెడ్డి డిక్లరేషన్, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ బిసిలకు తీవ్ర అన్యాయం చేస్తోందని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరిముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ కల్పించిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించిన సిఎం రేవంత్‌రెడ్డి అందుకు భిన్నంగా వ్యవహరించి సర్పంచ్ ఎన్నికలకు సిద్ధమవడం తగదని నిలదీశారు. ముఖ్యంగా బలహీన వర్గాల మద్దతు పొందుతున్న సిఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధిని శంకించాల్సివస్తుందని విమర్శించారు. రిజర్వేషన్ కల్పించకుండా ఎన్నికలను నిర్వహిస్తే శాంతియుత ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్ కోసం ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా ఉద్యమించాలన్నారు.

## పరువు హత్యకు పాల్పడిన నిందితులపై కేసు నమోదు చేయాలి

### -డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

**వర్గల్, నవంబరు 25 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం అంబర్‌పేటకు చెందిన దళిత యువకుడు గంగిళ్ల పవన్‌కళ్యాణ్(20)ని పరువు హత్య చేసిన మల్లారెడ్డిపల్లికి చెందిన యాదవ నిందితులపై హత్య కేసు నమోదు చేయాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మృతుని కుటుంబసభ్యులను, పోలీసులను గాంధీ ఆసుపత్రిలో కలిసి యువకుడి మరణానికి కారణాలను తెలుసుకొని తల్లిదండ్రులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ మల్లారెడ్డి పల్లికి చెందిన యాదవ కులానికి చెందిన అమ్మాయి గత సంవత్సరకాలంగా ప్రేమించుకొని వేములవాడలో వివాహం చేసుకున్నారు. అప్పుడు ఇద్దరు మైనర్లు కావడంతో పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి ఏడాది ఆగుమని, మేజర్లు అయిన తర్వాత వివాహం చేస్తామని చెప్పడంతో విడిగా వుంటున్నారు. ఇటీవల అమ్మాయికి మరో పెళ్ళి చేసేందుకు తల్లిదండ్రులు ప్రయత్నం చేస్తుండగా ఈనెల 19న అమ్మాయి ఫోన్‌చేసి నాకు పెండ్లి సంబంధాలు చూస్తున్నారని, పారిపోదాం లేదా ఆత్మహత్య చేసుకుందామని అబ్బాయిని మల్లారెడ్డిపల్లిలోని వారి ఇంటికి పిలిపించడాన్ని గమనించిన అమ్మాయి తండ్రి, అన్న తదితరులు పవన్‌కళ్యాణ్‌ను దారుణంగా కొట్టారని తెలిపారు. మందు తాగిపించారో తాగాడో అనే కోణంలో సమగ్ర విచారణ చేసి నిందితులపై హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. అంబర్‌పేట గ్రామాన్ని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సందర్శించాలని కోరారు.

# రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి

### ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త):** బిసి రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం తెలంగాణ బిసి ప్రజలను మోసం చేయడమేనని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరిట సభలను ఏర్పాటుచేసి అమలకాని రిజర్వేషన్లతో బిసిలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే బతుకమ్మపండుగ జరుపుకుంటామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలంలో బతుకమ్మ చీరలను ఎందుకు పంపిణీ చేయలేదన్నారు. నేడో రేపో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని, సర్పంచ్ ఎన్నికల్లో ఓట్ల కోసమే నామమాత్రంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారన్నారు. గ్రామంలో వెయ్యి మంది మహిళలు ఉంటే కేవలం 300 మందికే చీరలను పంపిణీ చేస్తున్నారని, గత ప్రభుత్వంలో 18 సంవత్సరాల నుండి పండు ముసలి వరకు పార్టీలకతీతంగా అధికారులతో బతుకమ్మ చీరలను పంపిణీచేసిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండుసంవత్సరాల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని ఎద్దేవ చేశారు. గత ప్రభుత్వం నిర్మించిన భవనాలకే రిబ్బన్ కట్ చేస్తున్నారని, కొత్త అభివృద్ధి కార్యక్రమం ఇప్పటివరకు చేయలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బెండె మధు, పంగ మల్లేశం, అమరావతి, చంద్రమోహన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణాగౌడ్, బొల్లారం ఎల్లయ్య, స్వామి, ఆంజనేయులు, అశోక్, రాజిరెడ్డి, రఘుపతిరెడ్డి, ఉమర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ పాల్గొన్న చిన్నారులు

## విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికే ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 25, ప్రభాతవార్త:** విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడం కోసమే పాఠశాలలో ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కేరళా ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకెజి పిల్లలకు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఇతరులతో పోటీ పడాలనే వేదికను పరిచయం అవుతుందని, వారిలో ఆత్మవిశ్వాసం పొందడానికి మొదటి మెట్టు ఇలాంటి కార్యక్రమమే అన్నారు. శక్తిమాత, రైతు, సైనికుడు, ఫ్యాన్సీ డ్రెస్‌లతోపాటు వివిధ వేషధారణలో విద్యార్థులు వచ్చి అందరిని ఆహ్లాదపరచారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అల్లి శైలేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**ధూళిమిట్ట, నవంబరు 25,ప్రభాతవార్త :** జిల్లా స్థాయిలో నిర్వహించిన పురుషుల సీనియర్ సాఫ్ట్‌బాల్ సెలక్షన్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ధూళిమిట్టకు చెందిన విద్యార్థులు సందీప్, వశీకర్, ఓంకార్, యోగి అద్భుత ప్రతిభను ప్రదర్శించారు.తమ మెరుగైన ఆటతీరుతో 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లా సీనియర్ పురుషుల సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు అదిలాబాద్ జిల్లా,ఇచ్చోడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్ రెడ్డి తెలిపారు. సాఫ్ట్‌బాల్ క్రీడలో శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు వెగ్గళం సతీష్‌కుమార్ సేవలను ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశంసిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మడలేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**చేర్యాల, నవంబరు 25,ప్రభాతవార్త :** పట్టణంలోని మడలేశ్వరస్వామి వారిని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రజక కులసంఘం పెద్దలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అలాగే గుడికి సహకరించిన దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజక కుల సంఘం పెద్దలు తుమ్మలపల్లి అంజయ్య, శనిగారి మల్లేశం, బస్వరాజు యాదగిరి, రాచకొండ వెంకటేశం, తుమ్మలపల్లి కనకయ్య, ఎర్రోళ్ల పర్శరాములు, శనిగారి రాజు, రవి, రాచకొండ శ్రీనివాస్, శివగారి అంజయ్య, బస్వరాజు శ్రీశైలం, తుమ్మలపల్లి శ్రీనివాస్, కల్కి కనకయ్య, గుడ్ల చంద్రం, టిఆర్ఎస్ నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, అంకుగారి శ్రీధర్‌రెడ్డి, పూర్మ వెంకట్ రెడ్డి, మేడిశెట్టి శ్రీధర్, చింతల పర్శరాములు, మంగోలు చంటి పాల్గొన్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన

**చిన్నకోడూరు, నవంబరు 25,ప్రభాతవార్త :** స్కోప్-మానస అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని చిన్నకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు హెచ్ఐవి. ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, స్కోప్ సూపర్‌వైజర్ ఎం.జ్యోతి, డిఆర్‌పి ఎన్.సుస్మిత, లక్ష్మీ, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ వెంకటకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవస్థానంలో అన్నదానం

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త :** పట్టణంలోని అయ్యప్ప దేవస్థానంలో అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం అయ్యప్ప దేవస్థానం కమిటీ చైర్మన్ ఆకుల వెంకట్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభమైన అన్నదానం అయ్యప్ప భక్తులకు నేటి నుండి జనవరి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అయ్యప్ప స్వాములు, భక్తులు అన్నదానకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భక్తులు సురేందర్ రెడ్డి, శ్రీకాంత్, శివరాం, శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, ఆలయ అర్చకుడు భానుమూర్తితో పాటు తదితరులు ఉన్నారు.

## పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి చేయూత

**ధూళిమిట్ట, నవంబరు 25,ప్రభాతవార్త :** మండలంలోని కొండాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి గుడి నిర్మాణం కొరకు జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య రాజేష్ రాథోడ్ రూ.10వేలతో పాటు 3 క్వింటాళ్ల సలాక విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ముందుకు వచ్చి గుడి నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ నముకు,కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పేరబోయిన రాజు యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మంద శ్రీనివాస్,కొండాపూర్ పాల కేంద్రం అధ్యక్షుడు అల్లం రాజు యాదవ్,భీమగోని శ్రీనివాస్, గడిపే వెంకటయ్య,పేరబోయిన గట్టయ్య యాదవ్,భూక్య గోపాల్,జాటోత్ నవిందర్, గుడి నిర్మాణ నిర్వాహకులు గర్నెపెల్లి స్వరూప కనకయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## హిమగిరి ఆప్త మిత్ర బృందం చేయూత

**గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామానికి చెందిన పేద కుటుంబమైన ఉబ్బని మల్లయ్య, భారతి కూతురు నిఖిత వివాహానికి హిమగిరి ఆప్త మిత్ర బృందం తరపున బారు అరవింద్ రూ.5వేల సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో సింగీతం అశోక్‌గౌడ్, బింగి శ్రీనివాస్, రాజేశ్వర్‌రెడ్డి, నరేష్‌గౌడ్, మద్ది నరేందర్, గిరిబాబు, షకీల్, ఎంసుమతి, యు.ఆంజనేయులు, రాము, జి.నవీన్ పాల్గొన్నారు.

## కోహెడ, డంప్ యార్డు తరలింపుకు ఆదేశాలు

**కోహెడ, నవంబరు 25,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బాదుగుల చెరువు పక్కన ఉన్న డంపింగ్ యార్డు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అంశాలను స్థానికులు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే డంప్ యార్డు మార్చమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కోహెడ మండలంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబరు 998లో 2 ఎకరాల భూమిని డంప్ యార్డు కోసం కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. డంప్ యార్డు తరలించడం వల్ల స్థానిక ప్రజల సమస్యలు అక్కడే చెరువులో చేపల వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల కుటుంబాల సమస్యలు తీరనున్నట్లు వెల్లడించారు.

## ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పిచ్చిమొక్కల తొలగింపు

గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రజ్ఞాపూర్‌లోని జగదేవ్‌పూర్ రోడ్డులో గల ట్రాన్స్‌ఫార్మర్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను, చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్ ఏఈ సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు కరెంటు వైర్లు చెట్లకు తాకకుండా, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చెత్తాచెదారం లేకుండా చూస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్, బిక్షపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**పాపన్నపేట, నవంబర్ 25, ప్రభాతవార్త :** మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధి లోని పోడ్చన్‌పల్లి రైతువేదికలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధి దారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళ లను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరోసారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీలేని రుణా లను ప్రభుత్వం అందించనుందన్నారు. ఇందుకు గాను మంగళవారం ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాలను మూడోవిడత అందించేందుకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిందన్నారు. మహిళా సంఘాలకు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టేపనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించింది. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించింది. అంతేకాక ప్రతి జిల్లా కేంద్రంలో


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే కాకుండా, విక లాంగులు, జెండర్ సమస్యలకోసం సామాజిక కార్య క్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను కల్పిస్తు ప్రతి సంవత్సరం మహిళ లకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తు న్నారాని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, పార్టీ అధ్యక్షులు గోవింద్‌నాయక్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, మాజీ జడ్పీటీసీ మల్లప్ప, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నరేందర్‌గౌడ్, గౌస్‌పాషా, చోటు, సంతోష్‌రెడ్డి, బాగారెడ్డి, నాని, ఎంపీడీఓ విష్ణు వర్ధన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


చీరలు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి

## మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి**

**న్యాల్‌కల్, నవంబరు 25, ప్రభాతవార్త:** మహిళల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ పాలన సాగిస్తోందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మెటల్‌కుంట మాజీ సర్పంచ్ గుండంగారి తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం మెటల్‌కుంట, హద్నూర్, న్యాల్‌కల్, ముస్తాపూర్, శంశల్లా పూర్, చినిగేపల్లి, న్యామతాబాద్, చాల్కి తదితర గ్రామాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెటల్‌కుంట గ్రామంలో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంద్భంగా చేసిన ప్రతి హామిని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అమలు చేస్తూ వస్తున్నారన్నారు. మహిళలను కోటీశ్వరులను చేసేందుకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరెల పంపిణీ


బెల్లాపూర్‌లో చీరలు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ దిగంబర్‌రెడ్డి

**మనూర్, నవంబరు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు బెల్లా పూర్, పుల్‌కుర్తి, బాదల్‌గావ్ తదితర గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. మహిళల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు (ఉచితబస్సు), 200 యూనిట్ల ఉచిత కరెంట్, గ్యాస్ సిలెండర్, ఇందిరమ్మ ఇండ్లులాంటి పథకాలను అమలు చేస్తోందని మాజీ సర్పంచ్ కె దిగంబర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపిటిసి సభ్యులు దత్తు గొండ, సంగారెడ్డి, హనుమారెడ్డి, మల్‌గొండ, నర్సింలు, విష్ణువర్ధన్‌రెడ్డి, విజయ్‌కుమార్, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

**చక్రియాల్ గ్రామంలో...**


చక్రియాల్‌లో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

**చౌటకూరు, నవంబరు 25, ప్రభాతవార్త:** మండలపరిధిలోని చక్రియాల్ గ్రామంలో మంగళవారం మహిళలకు ఇందిరమ్మ చీరలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చక్రియాల్ గ్రామ అధ్యక్షుడు సిహెచ్ రాజశేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాట్లా డుతూ మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో బి.ఆనందం, అంజిరెడ్డి, ఆర్ సత్యనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, మల్లయ్య, రాములు, పెంటయ్య, టి శ్రీశైలం, ఆర్ రమేశ్, రేషన్ డీలర్ దేవదాస్, బుడ్డయ్య, లక్ష్మినారాయణ, గ్రామ సమైఖ్య సంఘం సభ్యులు లక్ష్మి, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలుసుకున్న కార్పొరేటర్ పుష్పనగేష్


ప్రభుత్వ విప్ నరేంద్రరెడ్డిని కలుసుకున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, నవంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ విప్ వేం నరేందర్‌రెడ్డిని రామచంద్రాపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ మంగళవారం మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. రామచంద్రాపురం డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ వినతిపత్రం అందచేశారు. కార్యక్రమం లో నాయకులు శశికళ యాదవ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పైప్‌లైన్ పనులకు నిధులు మంజూరు చేయాలి

**కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి**

**రామచంద్రాపురం, నవంబరు 25, ప్రభాతవార్త:** జలమండలి ప్రధాన కార్యాలయంలో మంగళవారం భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్‌బి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకుని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీ, మ్యాక్ సొసైటీ, ఫెన్సింగ్ ఏరియా, పిహెచ్‌సి ఆర్‌పిపురం పరిధిలో కొత్త యుజిడి పైప్‌లైన్‌లకు రూ. 2.5 కోట్ల మంజూరు చేయాలని ప్రతిపాదనలు అంద చేశామన్నారు. వినతిపత్రం అందుకున్న మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డి నిధుల మంజూరుకు సానకూలంగా స్పందిస్తూ నిధులను వెంటనే మంజూరు చేయాలని డైరెక్టర్ శ్రీధర్‌ను అభివృద్ధి పనులు నిర్వహించే ప్రాంతాలను పరిశీలించాలని ఆదేశించినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. ఎంఎసి సొసైటీ ప్రాంతంలో నీటి కాలుష్య సమస్య తీవ్రంగా ఉందని, కాలనీలో సరైన అవుట్‌లెట్ లేకపోవడంతో అక్కడ కొత్త యుజిడి లైన్ అత్యవసరమని కార్పొరేటర్ వివరించారు. కార్యక్రమంలో ఎంఎసి సొసైటీ జనరల్ సెక్రటరీ నందగోపాల్, డైరెక్టర్లు రామారావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


ఎండి అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి


గోవులను తరలిస్తున్న కంటైనర్‌వద్ద హిందు గోరక్షక సమితి సభ్యుల నిరసన

## గోవుల రవాణాను అడ్డుకున్న గోరక్షక సమితి నాయకులు

**నర్సాపూర్, నవంబరు 25 , ప్రభాతవార్త:** మెదక్ నుండి హర్యానా రాష్ట్రా నికి చెందిన కంటైనర్‌లో అక్రమంగా గోవులను తరలిస్తుండగా హిందూ గోరక్షక సమితి సభ్యులు వెంబడించి మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో అడ్డుకు న్నారు. హర్యానా రాష్ట్రానికి చెందిన కంటైనర్ నెంబర్ హెచ్ ఆర్ 55 జు 8917 వాహనంలో 70 వరకు గోవులను అక్రమంగా తరలిస్తున్నట్లు విశ్వాస నీయ సమాచారం మేరకు నర్సాపూర్ హిందూ గోరక్షకసమితి సభ్యులు మాటు వేసి వాహనాన్ని అడ్డుకున్నారు. అనంతరం కంటైనర్‌ను పోలీసులకు అప్పగిం చారు. గోవులను హైదరాబాదులోని జియాగూడలోని గోశాలకు తరలించారు. ఇందుకు బాద్యులైన వారిని విచారణ చేసి కఠినంగా శిక్షించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్, బోర్‌వెల్ రామ్‌రెడ్డి, నీరుడు చంద్రయ్య, నీలి నాగేష్, అరవింద్‌గౌడ్ వాల్దాస్, సంఘసాని రాజు, గుండం శంకర్, బాదే బాలరాజ్, హిందూ గోరక్షక సమితి సభ్యులు డిమాండ్‌చేశారు. ఈ సందర్భం గా ఎస్ఐ రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా గోవులనుతరలిస్తే గోవధ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

**నర్సాపూర్, నవంబరు 25, ప్రభాతవార్త:** ప్రతి ఒక్క విద్యార్థి కళాశాలలో ని గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని తెలం గాణ గిరిజన ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ బలరాం అన్నారు. మంగళవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగం గా అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల కళాశాలలో కళాశాల లైబ్రేరియన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, బుక్ రివ్యూ ,క్విజ్ వంటి పోటీలు నిర్వహించగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు లైబ్రేరియన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జీవో 46 రద్దు చేసే వరకు బీసీల పోరాటం ఆగదు.

**రామాయంపేట మున్సి పాలిటీ, నవంబరు 25, ప్రభాతవార్త :** జీవో నెంబర్ 46 రద్దు చేసేవరకు ప్రభుత్వంపై పోరాడతామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారాం అన్నారు. మంగళవారం రామాయంపేట బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ అప్పుడు జీవో నెంబర్ 9ని విడుదల చేసిన ప్రభుత్వమే ఇప్పుడు 46ను విడుదల చేసి బీసీలకు ద్రోహం చేసిందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు దేవుడెరుగు..ఉన్న రిజర్వేషన్లనే తన్నుకు పోతున్న ఈ నాయకులను బీసీ ప్రజలు గమనించాలని మేము ఈ సందర్భంగా మనవి చేస్తున్నామన్నారు. ఏదిఏమైనా బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే మాత్రం బీసీ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, మాకు అన్యాయం చేయొద్దని మేము కోరుకుంటున్నామన్నారు. 42 శాతం ఇస్తామన్నా మీరు మోసం చేస్తే ప్రతి ఎలక్షన్‌లో ఏ విధంగా గెలుస్తారో చూస్తామని హెచ్చరించారు. కనీసం పోయిన సారి ఇచ్చిన రిజర్వేషన్లు ఇవ్వకుండా ఈసారి రిజర్వేషన్లను తగ్గిస్తూ జీవో ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. 65 శాతం ఉన్న మాకు 42 శాతం ఇస్తే తప్పేందని అడుగుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో మా బీసీ ప్రజలను మేల్కొలిపి, మా ఓట్లు మేమే వేసుకొని, మా రాజ్యాన్ని మేమే స్థాపించి, మీవాటా ఎంతో మీకు ఇచ్చే విధంగా ముందుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన బీసీ సంఘం అధ్యక్షులు పోచమ్మల గణేష్, జిల్లా కోశాధికారి దామోదర్, రామాయంపేట పట్టణ బీసీ సంఘం అధ్యక్షులు పచ్చంటి రాము తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు



నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న తపస్ బాధ్యులు

## తపస్ నూతన కమిటీ ఎన్నిక

**పెద్దశంకరంపేట, నవంబరు 25, ప్రభాతవార్త:** పెద్దశంకరంపేట మండలం తపస్ నూతనకార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. తపస్ మండల అధ్యక్షుడిగా సత్యకుమార్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్‌లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమాన్ని తపస్ జిల్లా అధ్యక్షులు ఎల్లం, ప్రధాన కార్యదర్శి చల్ల లక్ష్మణ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా నాయకుల ఆదేశాలను అనుసరించి తపస్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో నాయ కులు రమేష్, రవి, దేవానంద్, కాన్షిరామ్ పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

**-పుల్‌కల్ సొసైటీ చైర్మన్ అనంతరావు కులకర్ణి**

**పుల్‌కల్, నవంబరు 25, ప్రభాతవార్త:** ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారిస్తే అధిక లాభాలు ఆర్జించవచ్చని పుల్‌కల్ సొసైటీ చైర్మన్ అనంతరావు కులకర్ణి అన్నారు. మండల కేంద్రమైన పుల్‌కల్ రైతు వేదికలో మంగళవారం ఉద్యానవన, పట్టు పరిశ్రమ, సహకార శాఖల ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు సంప్ర దాయ పంటలతోపాటు ప్రత్యామ్నాయ పంటలను సైతం సాగు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు అడిగిన పలు ప్రశ్నలకు వ్యవసాయ అధికారులు నివృతి చేశారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి సమత, ఏఓ చైతన్య, ఏఈఓ రమాదేవి, జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టార్ వినయ్‌కుమార్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఏరియా పర్యవేక్షకులు శివరాం, ఆడిటర్ శ్రీనివాస్, రైతులు పట్లోళ్ల నర్సింహారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కోపిల కిష్టయ్య, డైరెక్టర్లు కాశీ, ప్రవీణ్, మహేశ్‌బాబు, సీఈఓ నాగయ్య పాల్గొనారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

**న్యాల్‌కల్, నవంబరు 25, ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ దోమ సుజిత్ సూచిం చారు. మంగళవారం పరిధిలోని చాల్కి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడతూ విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని, క్రమ శిక్షణతో విద్యను అందుకుంటే భవిష్యత్తు బంగారు మయం కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యారుథ్దులు, పోలీసులు పాల్గొన్నారు.

## శివంపేటలో నేటి నుంచి క్రీడా పోటీలు

**చౌటకూరు, నవంబరు 25, ప్రభాతవార్త:** సమగ్ర శిక్ష (ఎస్‌పిడి) హైద్రాబాద్ వారి ఆదేశాల మేరకు పిఎంశ్రీ స్పోర్ట్స్ మీట్ పాఠశాల స్థాయిలో మండల పరిధిలోని శివంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రొజుల పాటు క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వేదశ్రీ పేర్కొన్నారు. ఫుట్‌బాల్, ఖో–ఖో, కబడ్డీ, వాలీబాల్, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, షార్ట్ పుట్ పోటీలను నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని పాఠశాల ప్రధానోధ్యాయులు వేదశ్రీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ రాములు, వీరేశం, వాణిశ్రీ, సునీతీ, వేణి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులను అభినందిస్తున్న హెచ్ఎం వేదశ్రీ


ముక్తాపూర్‌లో సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, నవంబరు 25, ప్రభాతవార్త:** గ్రామాలు, పట్టణాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముక్తాపూర్, కార ముంగి, ఎస్గి, వల్లూరు గ్రామాలకు మంజూరైన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కారముంగిలో లక్ష్మిబాయి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అంగన్‌వాడి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ మాణిక్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సచిన్ పటేల్, మాజీ ఎంపిటిసి సభ్యులు పండరినాథ్‌రావు పటేల్, మాజీ సర్పంచ్‌లు విఠల్‌రావుపటేల్, సంజీవ్‌పటేల్, అనిత గుండేరావు, రహీం, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యత ర్యాలీ


జహీరాబాద్‌లో జాతీయ ఐక్యత ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**జహీరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని చాటుతూ మంగళవారం పట్టణంలో జాతీయ ఐక్యతా ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ఎంఆర్ హెచ్ఎస్ పాఠశాల నుంచి పట్టణంలోని ఆయా పాఠశాలల, కళాశాలల విద్యార్థులతో కలిసి ఆయా పార్టీల నాయకులు,అధికారులు పట్టణంలోని బాగారెడ్డి స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. డిఎస్‌పి సైదా నాయక్ ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. దేశ సమగ్రత, ఐక్యతను పెంపొం దించేలా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాగా రెడ్డి స్టేడియంలో నిర్వహించిన సభలో డిఎస్‌పి సైదా నాయక్ మాట్లా డుతూ భిన్నత్వంలో ఏకత్వం నేమనదేశ సిద్దాంతానికి ర్యాలీ ఒక బలమైన ఉదాహరణ అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా కార్యక్రమ అధికారి జి కిరన్‌కుమార్, డిఏఓ వంశీ, ఎంఈఓ మాణయ్య, రూరల్ సిఐ హనుమంతు, ఎస్సై వినయ్‌కుమార్, ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హరికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జి శ్రీనివాస్‌రెడ్డి, నందు గౌడ్, ఏఈఓ వెంకటేశం, ప్రిన్సిపాల్‌లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాబాటలో సమస్యలు పరిష్కారం : ట్రాన్స్‌కో డిఇ శ్రీనివాస్

**జోగిపేట, నవంబరు 25, ప్రభాతవార్త:** ప్రజాబాటలో చాలామట్టుకు చిన్నపాటి విద్యుత్ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని జోగిపేట డివిజన్ ట్రాన్స్‌కో డిఇ శ్రీనివాస్ తెలిపారు.ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు వారంలో మూడు రోజులపాటు స్వచ్ఛందంగా పనులు చేపడుతున్నారు. ముఖ్యంగా ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పెరిగిన పిచ్చిమొకలను తొలగించటం, తీగలను తీసేయటంతో పాటు, కిందికి వంగిన విద్యుత్ లైన్లను సరిచేయటంలాంటి పనులు చేపడు తున్నారు. అంతేకాకుండా చిన్నపాటి మరమ్మతులుకూడా చేస్తున్నారు. మంగళవవారంనాడు జోగిపేటలో శివాలయం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చేపట్టిన పనులను డిఇ శ్రీనివాస్ పరిశీలించటంతో ఆయనకూడా ఆ పనుల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాబాట కార్యక్రమం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో మంచి ఫలితాలను ఇస్తుందని తెలిపారు. చాటామట్టుకు చిన్నపాటి సమస్యలకు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరంలేకుండా ఇపుడే ఆ సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనవెంబడి అందోలు ఎఇ శ్రీనివాస్, లైన్‌మెన్లు చిందం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిని తగలబెడితే భూమిలో సహజ పోషణకు దెబ్బ

**జోగిపేట, నవంబరు 25, ప్రభాతవార్త:** వరికోతలు కోసిన తరువాత మిగిలిన గడ్డిని తగలబెడితే ఆభూమిలో సహజపోషణ వ్యవస్థ దెబ్బతిం టుందని అందోలు వ్యవసాయశాఖ ఏడిఏ రమాదేవి, ఏవో శ్రీహరిలు తెలి పారు. వారు మండల పరిధిలోని పలు వరికోతలు పూర్తయిన పంటలను వారు మంగళవారంనాడు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గడ్డిని కాలిస్తే ఆ భూమలోని సూక్ష్మ జీవరాశి, జీవవైవిద్యం నశించి పొలం పర్యావరణ వ్యవస్థల సహజక్రియలకు విఘాతం కలుగుతుందని సైన్స్ ఆఫ్ టోటల్ ఎన్విరాన్‌మెంటన్ జర్నల్‌లో పేర్కొన్నారని తెలిపారు. గడ్డిని తగలబెట్టినపుడు ఆ వేడివల్ల మట్టి ఉష్ణోగ్రత పెరిగి అందులో నత్రజని శనిస్తుందని, సేంద్రాయ పదార్థం తగ్గిపోతుందన్నారు. అంతేకాకుండా మట్టిలో ఉంటే సూక్ష్మజీవులు చనిపోయి చీడపీడల బెడద ఎక్కువవుతుందని, దీనివల్ల ఎరువుల వాడకం పెరుగుతుందని అన్నారు. గడ్డిని తగులబెట్టడంవల్ల అనేక అనర్థాలున్నాయని, అలాకాకుండా గడ్డిగాదాన్ని కాలబెట్టకుండా నేలపైకప్పి ఆచ్ఛాదన చేస్తే ఎంతో మేలు జరుగుతుందని పలు అధ్యయనాలద్వారా వెల్లడైనట్లు వారు తెలిపారు. అందుకని రైతులు ఎవరూకూడా వరిపంటను కోసిన తరువాత మిగిలిన గడ్డిని ఎట్టి పరిస్థితుల్లో తగులబెట్టకూడదని రైతులకు వారు సూచించారు.

## స్థానిక ఎన్నికల కోసమే చీరల పంపిణీ

**మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మాజీ ఫైజల్**

**జోగిపేట, నవంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వా నికి ఏ పండగలు ఎపుడు జరుపుకుంటారో తెలియదా అని, బతుకమ్మ పండగకు పంచాల్సిన చీరలను ఈ సమయంలో పంపిణీ చేయడమేమిటని అందోలు–జోగిపేట మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఫైజల్ ప్రశ్నిం చారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న సందర్భంగా మహిళా ఓటర్లను ఆకర్షించేందుకే ఇపుడు చీరల పంపిణీ చేస్తున్నారని విమర్శించారు. అదీ డ్వాక్రా గ్రూపు సభ్యులకే చీరలు అందుతున్నాయని, పద్దెనిమిది సంవత్స రాలు నిండినా మహిళాసంఘాల్లో సభ్యత్వం లేకపోతే చీరలు అందించటం లేదన్నారు. ఇదంతా ఎన్నికలకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న డ్రామా అని, ఎన్ని తాయిలాలు ఇచ్చినా ప్రజలు బిఆర్ఎస్‌వైపే ఉన్నారని పేర్కొన్నారు.

## బస్సు డ్రైవర్‌కు నగదు పురస్కారం

**జహీరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** పట్టణంలోని రావూస్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన బస్సును సోమవారం సాయంత్రం విద్యా ర్థులు ఇళ్లవద్ద దించేందుకు వెళుతున్న తరుణంలో బస్సులో మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డ్రైవర్ దత్తు ప్రమాదం నుంచి కాపాడిన విషయం పాఠకులకు విధితమే. విద్యార్థులను ప్రమాదం నుంచి కాపాడిన డ్రైవర్ దత్తుకు మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువాతో సత్కరించి నగదు బహుమతిని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అదిత్‌కుమార్ అందచేశారు. కార్యక్రమంలో రావూస్ ఇంటర్నేషన్ స్కూల్ అడ్మిన్ విశ్వాస రావు, స్టేట్ కో–ఆర్డినేటర్ విజయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ విజయ, వైస్ ప్రిన్సిపాల్ రేణుక తదితరులు పాల్గొన్నారు.


డ్రైవర్ దత్తుకు నగదు బహుమతిని అందచేస్తున్న ఎండి అదితిరావు

# పార్టీలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

**పెద్దశంకరంపేట, నవంబరు 25, ప్రభాతవార్త** పార్టీలకతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం గా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని రైతువేదికలో 41 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను అందించడం తోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, పాత గ్రామపంచాయతీ వద్ద, పాత బస్టాండ్ ఆవరణలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.. మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రెస్ ప్రభు త్వం వడ్డీలేని రుణాలను అందించిందని వివరిం చారు.. స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘాలకు ప్రత్యే కంగా బ్యాంకులు రుణాలను అందజేయడం జరుగు తుందని, మహిళలు ఈ రుణాలను సద్వినిగం చేసు కొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.. ఇందిరమ్మ మహిళ పథకం ద్వారా మహిళలందరికీ ఇందిరమ్మ చీరలను సరఫరా చేయడం జరిగిందన్నారు.. అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ గృహాలను కూడా మంజూరు చేస్తామని.. బిల్లులు కూడా ప్రభుత్వం తొందరగానే మంజూరు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని.. తద్వారా అన్ని రకాలుగా పంచాయ తీలు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. బి ఆర్ ఎస్ నాయకుల మాటలను ఎన్నికల సమయంలో ప్రజలు ఎవ్వరు కూడా నమ్మవద్దని పేర్కొన్నారు.. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో షాకిర్ అలీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు, నారా గౌడ్, మురళి పంతులు ,ఆర్ ఎన్ సంతోష్‌కుమార్, రాజేందర్‌గౌడ్. మాజీ ఎంపీపీ రాజు పున్నయ్య, లక్ష్మణ్.. అధిక సంఖ్య లో ఆయా గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..